# అభివృద్ధి కొనసాగాలంటే మరో అవకాశమివ్వండి

● ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ● నల్లగొండ పట్టణంలో ఎన్నికల ప్రచారం



నల్లగొండ: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నీలగిరి,అక్టోబర్ 31: తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజాసేవ కోసం పాటుపడ్డానని, ఐదేండ్లు నల్లగొండను విడిచిపోయి ఇప్పుడు డబ్బు సంచులతో వచ్చి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండను కొనాలని ప్రయత్నం చేస్తున్నాడని ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నల్లగొండ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 8,9,10 వార్డుల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే కరోనా కారణంగా రెండేళ్లు అభివృద్ధి జరగలేదని, రెండేండ్లలోనే రూ.1,400 కోట్ల నిధులు తెచ్చి 40 శాతం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ఎన్నికల్లో మరోసారి అవకాశం కల్పించాలన్నారు. నాయకులు లేకున్నా ప్రజలే నా నమ్మకం..నా ధైర్యమని ఎవరెన్ని కుట్రలు చేసినా నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. వ్యవసాయానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తుంటే అంత అవసరం లేదని మూడు గంటలు ఇస్తే సరిపోతుందని పీసీసీ చీఫ్ అన్నాడంటే వారికి రైతుల మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ కాంగ్రెస్ ప్రజల ముందుకు వచ్చి మరోసారి మోసం ప్రయత్నం చేస్తుందని దీన్ని ప్రజలు గమనించి వారికి బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ మారగోని భవానీగణేశ్, మాజీ కౌన్సిలర్ చిన్నబత్తిని జయప్రకాశ్, దాసరి శౌరిరాజు, నకిరేకంటి సైదులు గౌడ్, వెంకన్న, రవినాయక్, అంజిబాబు, వజ్జ జానయ్య, శ్రీనివాస్ ఉపేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో 200 కుటుంబాలు చేరిక

● కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



శ్రీనివాస్‌కు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పక్కన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

రామగిరి : తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకుడు తగుళ్ల శ్రీను ఆధ్వర్యంలో 200 కుటుంబాలు మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వారం గ్రామానికి తాను ఎప్పుడు ప్రత్యేకంగా చూశానని సర్పంచ్ ఏ పని అడిగితే వెంటనే చేశానన్నారు. రూ. 1.25 కోట్లతో సీసీ రోడ్లు, ఇంటింటికీ తాగునీరు ఇచ్చామన్నారు. గ్రామంలో 63 మందికి సీఎం సహాయ నిధి చెక్కులు ఇప్పించినట్లు చెప్పారు. నమ్మించి గొంతు కొసిన వ్యక్తికి వ్యతిరేకంగా గ్రామానికి చెందిన ఇంతమంది పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. కోమటిరెడ్డి నోట్ల కట్టలతో నాయకులను కొంటున్నారని ఆరోపించారు. పార్టీలో చేరిన వారిలో తగుళ్ల శ్రీనుతోపాటు గంట వెంకన్న(పెద్దగొల్ల) వార్డు సభ్యులు గంట పద్మ, రాసమల్ల నాగయ్య, గంట సైదులు, శేఖర్, చిర్రబోయిన కోటయ్య, దార మళ్ల మస్తాన్, బొల్లం వెంకన్న ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, లొడంగి గోవర్ధన్, వనపర్తి నాగేశ్వర్‌రావు, జీడిపల్లి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సందీప్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య తదితరులున్నారు.

### ట్రాఫిక్ ఏఎస్‌ఐకు ఎమ్మెల్యే నివాళి

నీలగిరి, అక్టోబర్ 31 : నల్లగొండ ట్రాఫిక్ ఏఎస్‌ఐగా పనిచేస్తున్న సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, శంషుద్దీన్ ఉన్నారు.

### ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్

నల్లగొండ సిటీ, అక్టోబర్ 31: భారత ఆహార సంస్థ నల్లగొండ డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా ఫ్రీడమ్ రన్ 4 కార్యక్రమం నిర్వహించారు. పెద్దబండలోని ఎఫ్‌సీఐ గోదామ్ నుంచి కలెక్టరేట్ వరకు పరుగు నిర్వహించారు.

### బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

● ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి



నల్లగొండ 47వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి భార్య రమాదేవి

నల్లగొండ రూరల్,అక్టోబర్ 31: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధమని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 47 వార్డులో మంగళవారం ఆమె విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో 47వ వార్డు ఇన్‌చార్జి సింగం రామ్మోహన్, చకిలం వేణుగోపాల్‌రావు, వీరారెడ్డి, చక్రపాణి, రాజేశ్, శ్రీనివాస్, సింగం లక్ష్మి, సంధ్యారాణి, మాలె శరణ్యారెడ్డి, లక్ష్మమ్మ, యాట జయప్రద , శ్రీలత, కంచర్ల విజయ, సరోజ ,యాదమ్మ, జయమ్మ, సుగుణమ్మ, మునాస్ లక్ష్మమ్మ, ధనలక్ష్మి, విమలమ్మ, శశిరేఖ పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

నకిరేకల్, అక్టోబర్ 31 :సర్దార్ వల్లభాయ్‌పటేల్‌ను జయంతిని మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి యాదగిరి ఆధ్వర్యంలో సమైక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చామల మల్లారెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అలాగే నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్‌ఎస్‌ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ వి.శేఖర్, రాజనీతి శాస్త్ర విభాగం అధిపతి జి. మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

### శాలిగౌరారంలో

శాలిగౌరారం :మండల కేంద్రంలో వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చామల వెంకటరమణారెడ్డి, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

### ఎంజీయూలో..

రామగిరి : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో మంగళవారం వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వీసీ సీహెచ్.గోపాల్‌రెడ్డి హాజరై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ అల్వాల రవి, ఆడిట్ సెల్ డైరెక్టర్ అంజిరెడ్డి, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ అరుణప్రియ, ఆకుల రవి, అన్నపూర్ణబుట్టి పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

● కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్



నల్లగొండ ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్.వీ కర్ణన్

నల్లగొండ రూరల్, అక్టోబర్ 31: ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వీ .కర్ణన్ సూచించారు. నల్లగొండ ఆర్డీఓ కార్యాలయంలోని నియోజకరవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శుక్రవారం నుంచి నామినేషన్ల స్వీకరణకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి సూచనలు చేశారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అకౌంటింగ్ టీమ్, వీ.వీ.టీ. సీ విజిల్ ,హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి గదిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, నామినేషన్ సమయం రికార్డు చేయాలన్నారు. నామినేషన్ సందర్భంగా 100 మీటర్ల పరిధి మార్కింగ్ చేసి నామినేషన్ వేసేందుకు అభ్యర్థి ప్రతిపాదకులు,వాహనాల ఎన్నికల నిబంధన మేరకు అనుమతించాలన్నారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రిటర్నింగ్ అధికారి రవి, తాసీల్దార్ రవి, టూటౌన్ ఎస్‌ఐ నాగరాజు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్



శేరిలింగోటంలో ధాన్యం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ సిటీ, అక్టోబర్ 31: పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. కనగల్ మండలం శేరిలింగోటంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంటా వేసిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించాలని అన్నారు. ఆయన వెంట డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, సీసీఎస్ నాగేశ్వర్‌రావు, ఏపీఎం నరహరి ఉన్నారు.

**తేమ శాతం లేకుండా చూడాలి : ఏపీడీ సరస్వతి**

శాలిగౌరారం : తేమ శాతం లేకుండా రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసుకోని కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని ఏపీడీ సరస్వతి అన్నారు. మంగళవారం మండలంలోని గురజాల, రామాంజపురం, బైరవునిబండ గ్రామాల్లో ఐకేపీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు. ఈమె వెంట ఏపీఎం జానకి, రైతులు ఉన్నారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ డ్రామా పోటీలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈఓ భిక్షపతి

రామగిరి, అక్టోబర్ 31: విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్లగొండలోని డైట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన 'సైన్స్ డ్రామ పోటీలు' అలరించాయి. 'మిల్లెట్ నాణ్యమైన ఆహారం, ఆహార భద్రత, రోజు వారి జీవితంలో ఆధునిక సాంకేతికత, ఆరోగ్య సంరక్షణలో ప్రస్తుత పురోగతి, సమాజంలో మూఢ నమ్మకాలు' అనే అంశాలపై విద్యార్థులు ప్రదర్శన చేశారు. ముగింపునకు డీఈఓ భిక్షపతి హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్‌పట్ల ఉన్న సృజనాత్మకను వెలికితీసి అభివృద్ధి పర్చడానికి ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. ప్రథమ బహుమతి కేజీబీవీ మాడ్గుపల్లి, ద్వితీయ బహుమతి ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల ఆర్‌పీరోడ్డు నల్లగొండ, తృతీయ బహుమతి జడ్పీహెచ్‌ఎస్ తిప్పర్తి ,ప్రోత్సాహక బహుమతి శాస్త్ర పాఠశాల నల్లగొండ విద్యార్థులు అందజేశారు. జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు నవంబర్ 8న రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల గైడ్ టీచర్స్, న్యాయనిర్ణేతలు విద్యార్థులు పాల్గొన్నారు.

### 4లోగా యూడైస్ ప్లస్‌లో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి– డీఈఓ

రామగిరి : జిల్లాలోని అన్ని యజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో 2023–24 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థుల వివరాలు UDISE + పోర్టల్‌లో ఈ 4లోగా ప్రధానోపాధ్యాయులు నమోదు చేయాలని డీఈఓ భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలమేరకు తక్షణం పూర్తి చేయాలని కోరారు. అప్‌డేట్ చేయని పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**టీటీసీ ఫలితాలు విడుదల :** టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సు(టీటీసీ) లోయర్ గ్రేడ్ ఆగస్టు – 2023లో నిర్వహించిన థియరీ పరీక్షల ఫలితాలు మంగళవారం పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిందని డీఈఓ భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలను www.bse.telangana.gov.inలో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.